www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 15 ఏప్రిల్ 2025
5
అన్నమయ్య



పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లింపు


పరిహారం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పీలేరు : మండలంలో గత సంవత్సరం ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి సోమవారం పరిహారం చెక్కులు చేశారు. మండలంలోని అగ్రహారం, కాకులా రంపల్లి గ్రామాల్లో 20 ఏనుగుల గుంపు సంచరించి పంట పొలాలు ధ్వంసం చేసి, బందార్లపల్లె రైతు రాజా-రెడ్డిని తొక్కి చంపిన ఘటనలో మృతుని కుటుంబానికి యుద్ధప్రాతి పదికన పరిహారం అందించి పరామ ర్శించిన విషయం పాఠకులకు విదితమే. ఏనుగుల గుంపు తొక్కి ధ్వంసం చేసిన పంట పొలాల బాధిత రైతులకు పరిహారం చెల్లింపు కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపారు. అటవీ శాఖ అధికారులతో కలిసి కలికిరి నగిరిపల్లిలో ఎమ్మెల్యే స్వగృహంలో సోమవారం పంట నష్ట పోయిన రైతులు 11 మందికి మంజూ రైన రూ.1.16 లక్షల నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ఎఫ్‌ఆర్‌ఒ ప్రసాదరావు, ఎఫ్‌ఎస్‌ఒ సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

- మామిడి తోటలకు నష్టం
- రాలిపోయిన మామిడి కాయలు
- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు
- లబోదిబోమంటున్న రైతులు


గాలివాన బీభత్సానికి నేలకొరిగిన మామిడి చెట్టు

ప్రజాశక్తి-రామాపురం

గాలివాన బీభత్సం సృష్టించింది. మండలంలో సంభవించిన గాలివానకు రాచపల్లి పంచాయతీలోని గొల్లపల్లిలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. సోమవారం మధ్యాహ్నం నుంచి మధ్యాహ్నం వరకు ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షం ప్రజలను భయాందోళనకు గురిచేసింది. గాలివాన బీభత్సానికి ప్రధాన రహదారిపై, గ్రామాలలో భారీ వృక్షాల కొమ్మలు నేలకొరిగాయి. అరటి చెట్లు నేలకొరిగాయి. అరటి గెలలు దెబ్బతిన్నాయి. మామిడికాయలు నేలరాలాయి. గాలులతో గొల్లపల్లిలో సుబ్బయ్య, అశోక్‌కు చెందిన ఇంటిపైకప్పు రేకులు లేచిపోయాయి. సుమారు ఒక్కొక్కరికి రూ.1.50 లక్షల చొప్పున నష్టం వాటిల్లింది. గంగనేరు దళితవాడలో రెండు విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. జడ్‌పిటిసి మానస వెంకటరమణకు చెందిన 25 ఎకరాల మామిడి చెట్లు దెబ్బతిన్నాయి. ఐదు టన్నుల కాయలు నేలపాలయ్యాయి. సుమారు రూ.5 లక్షలు నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నారు. రాచపల్లిలో 500 ఎకరాల్లో మామిడి చెట్లు గాలివానకు ధ్వంసమయ్యాయి. మామిడి కాయలు దెబ్బతిన్నాయి. వాటిని కొనుగోలు చేసిన వ్యాపారులు నష్టపోయారు. గ్రామాల్లో వర్షంచింది దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంట నష్టం అంచనా వేస్తామని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం మామిడి పిందె దశలోనే ఉంది. ఇలాంటి సమయంలో గాలివాన బీభత్సం సృష్టించడంతో పంటలు నేలరాలడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పంట నష్టం వివరాలు ఉద్యాన శాఖ అధికారులు అంచనాలు వేయాల్సి ఉంది. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.


నేలరాలిన మామిడి కాయలు


గొల్లపల్లిలో కూలిన ఇంటి పైకప్పు

బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

- జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

ప్రజాశక్తి-రాయచోటి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. సోమవారం రాయచోటి మాసా పేటలోని ఓ కళ్యాణ మండపంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు మాండవ్య నది బ్రిడ్జి మీద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జెసి, డిఆర్‌ఒ మధుసూదనరావు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా జెసి, డిఆర్‌ఒ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జయప్రకాష్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి మాత్రమే కాదని, ఆయన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. అంబేద్కర్ ఒక గొప్ప రచయిత, ఆర్థికశాస్త్ర మాట్లాడగలిగే ఒక వక్త, ఒక తత్వవేత్త, స్త్రీల హక్కుల కోసం పోరాడిన స్త్రీవాది, గొప్ప ఆర్థికవేత్త అని పేర్కొన్నారు. అంబేద్కర్ పేరు వినగానే మనకు గుర్తుకొచ్చేది రాజ్యాంగమని, సుమారు రెండు సంవత్సరాల 11 నెలల సమయం తీసుకుని ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాల వారికెట్టు చూపించే అంటరానితనానికి బలైపోయి రాజ్యాంగంలో వారి హక్కులను కాపాడేందుకు ఎన్నో అంశాలు చేకూర్చాలని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి మహిళా వాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. విద్యతోనే సమానత్వాన్ని సాధించగలమని ఆయన ఎన్నో సంవత్సరాల క్రితమే పేర్కొన్నారన్నారు. డిఆర్‌ఒ మధుసూదన్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ పోరాడి సాధించిన రిజర్వేషన్లు లేకపోతే బలహీన వర్గాలకు న్యాయం జరిగేది కాదని పేర్కొన్నారు. ఆయన బుద్ధిజాన్ని స్వీకరించి ప్రజలలో సమానత్వాన్ని పెంపొందించేలా చేసేందుకు కృషి చేశారని తెలిపారు. కుల వివక్ష పూర్తిగా పోలేదని, కుల వివక్షను పూర్తిగా రూపుమాపాలని, దానికి అందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు నరేంద్రబాబు, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు పల్లం తాతయ్య, డివిఎంసి సభ్యులు శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జయప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, ఎంఆర్‌పిఎస్, భారతీయ అంబేద్కర్‌సేన నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఆదర్శ రాజేంద్రన్


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్‌పి విద్యా సాగర్ నాయుడు

అంబేద్కర్ గొప్ప దార్శనికుడు : ఎస్‌పి

రాయచోటి టౌన్ : సమసమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కు పెట్టిన దార్శనికుడు అంబేద్కర్ అని తెలిపారు. నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (పరిపాలన) ఎం.వెంకటాద్రి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ పి.రాజారమేష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, వి.జె.రామకృష్ణ, ఎం.పెద్దయ్య, ఆర్‌ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

రిజర్వేషన్లతోనే సామాజిక న్యాయం : సిపిఎం


నిరసన తెలుపుతున్న సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అంటరానితనం, సామాజిక అసమానతల నిర్మూలన కోసం జరిపే పోరాటమే అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మదనపల్లి పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ అంటరానితనం, వివక్షత అంతం కావాలని, సామాజిక న్యాయం జరగాలని, ప్రతి ఒక్కరికీ విద్య, ఉద్యోగం, ఉపాధి ఉంటేనే సామాజికాభివృద్ధి సాధ్యమవుతుందని అంబేద్కర్ ఆశించారన్నారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే అంబేద్కర్ కలలుగన్న సామాజికాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఆయన స్ఫూర్తితో అంటరానితనం, సామాజిక అసమానతల నిర్మూలనకు, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల అమలు కోసం సిపిఎం ఆధ్వర్యాన పెద్దఎత్తున పోరాటం నిర్వహిస్తామనీ తెలియజేసారు. నేటి పాలకుల విధానాలు అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ప్రజలకు పంచాల్సిన భూములను పెట్టుబడిదారులకు ఇస్తున్నారని, వాటిల్లో పేదలకు ఉపాధి కల్పించడం లేదని, అభివృద్ధి చేయడం లేదని, పరిశ్రమలు పెట్టడం లేదని వివరించారు. ఇప్పటికీ గ్రామాల్లో భూస్వామ్య పెత్తందారీ పోకడలు, దళితులపై దాడులు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని గుర్తు చేశారు. దళితవాడలకు సరైన రోడ్లు, సదుపాయాలు, శ్మశానవాటికలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఇన్నేళ్లవుతున్నా అంబేద్కర్ ఆశయం నెరవేరకపోవడం విచారకరమని తెలిపారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, రఘునాథ్, సిఐటియు నాయకులు రామకృష్ణ, చలపతి, సాంబశివనాయక్, డాక్టర్ గంగాధర్, రమాదేవి, లలితమ్మ, చంద్ర, శంకర నాయక్, లాయర్ సోమశేఖర్, సుధాకర్ పాల్గొన్నారు.

రాయచోటి టౌన్ : ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే బి.అర్.అంబేద్కర్ కలలుగన్న సామాజికాభివృద్ధి సాధ్యమవుతుందని సిఐటియు రాష్ట్ర కమిటీ రాష్ట్ర కమిటి సభ్యులు ఎ.రామాంజులు అన్నారు. ఆయన స్ఫూర్తితో అంటరానితనం, సామాజిక అసమానతల నిర్మూలనకు, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల అమలు కోసం సిఐటియు ఆధ్వర్యాన పెద్దఎత్తున పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా రెవిన్యూ కార్యాలయం దగ్గర చిత్ర పటానికి మున్సిపల్ కార్మికులతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంటరానితనం, వివక్షత అంతం కావాలని, సామాజిక న్యాయం జరగాలని, ప్రతి ఒక్కరికీ విద్య, ఉద్యోగం, ఉపాధి ఉంటేనే సామాజికాభివృద్ధి జరుగుతుందని అంబేద్కర్ ఆశించారని తెలిపారు. కానీ నేటి పాలకుల విధానాలు వాటికి వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ప్రజలకు పంచాల్సిన భూములను పెట్టుబడిదారులకు ఇస్తున్నారని, వాటిల్లో పేదలకు ఉపాధి కల్పించడం లేదని, అభివృద్ధి చేయడం లేదని, పరిశ్రమలు పెట్టడం లేదని అన్నారు. ప్రభుత్వం నుండి పొందిన భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. దీనివల్ల పెద్దపెద్ద చదువులు చదువుకున్న వారు కూడా ఉపాధి కోసం ఎదురు చూస్తూ పేదరికంలో బతుకులీడుస్తున్నారని అన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో భూస్వామ్య పెత్తందారీ పోకడలు, దళితులపై దాడులు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. దళితవాడలకు సరైన రోడ్లు, సదుపాయాలు, శ్మశానవాటికలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఇన్నేళ్లవుతున్నా అంబేద్కర్ ఆశయం నెరవేరలేదని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చెన్నయ్య, రాంబాబు, నాగరాజు సిద్దయ్య, ఉమా, స్వప్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

అగ్నిమాపక సేవలు అమోఘం : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విపత్తుల సమయంలో అగ్నిమాపక సేవలు అమోఘమని మదనపల్లె డిఎస్‌పి మహేంద్ర ప్రశంసించారు. సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో విధినిర్వహణలో అమరులైన అగ్నిమాపక సిబ్బంది చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అగ్నిమాపక అధికారి శివయ్యతో కలసి అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా శకటాల ర్యాలీ నిర్వహించారు. డిఎస్‌పి మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిప్రమాదాలు, విపత్తుల సమయాల్లో అగ్నిమాపాక అధికారులకు సమాచారాన్ని అందించి ప్రాణ, ఆస్థి నష్టాలను నివారించాలన్నారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. పీలేరు: ముంబయి ఓడరేవులో జరిగిన అగ్ని ప్రమాదం ఘటనలో మృతి చెందిన వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యతని పీలేరు శ్రీ దుర్గా గ్యాస్ అధినేత బి.అమరేంద్రనాయక్, అగ్నిమాపక అధికారి ఎస్.మస్తాన్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మనల మనం ఎలా రక్షించుకోవాలి అని ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు జరుపుకోవాలని నిర్ణయం చేశారన్నారు. కార్యక్రంలో పీలేరు అగ్నిమాపక కేంద్రాధికారి ఎస్.మస్తాన్, లీడింగ్ ఫైర్ మెన్లు కె.నాగిరెడ్డి, ఎస్.చలపతి, హేమాద్రిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.


మదనపల్లె : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డిఎస్‌పి, ఫైర్ సిబ్బంది

'అన్నమయ్య' నిర్మాణం పూర్తి ఎప్పుడో? : కాంగ్రెస్

ప్రజాశక్తి రాయచోటి

వరదలకు కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడో పూర్తి చేస్తారో అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ ప్రభుత్వానికి ప్రశ్నించారు. సోమవారం అయన పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టుల ఊసే పట్టించుకోవడం లేదన్నారు. మూడేళ్ల కిందట వరదల తాకిడికి తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు గురించి గానీ, అసంపూర్తిగా ఉన్న పింఛా ప్రాజెక్టు గురించి గానీ పట్టించుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తము అధికారంలోకి వస్తే కృష్ణా జలాలను హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని చెప్పి, నేటికీ ఆ ప్రాజెక్టుల గురించి పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి జిల్లా అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఉన్నప్పటికీ కేంద్రం నుంచి ఎటువంటి నిధులు తీసుకురాకపోవడం, గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో నేడు రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు చాలా అధ్వానంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్, జిల్లా చీఫ్ సెక్రటరీ జిల్లా వైఎస్ ప్రెసిడెంట్‌లు దర్బార్ బాష, ఖదీర్ రాయచోటి చెన్న కృష్ణ, పట్టణ అధ్యక్షులు బాబా సర్దార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు రమణమ్మ, విజయ, చాన్ బాషా, బషీర్ పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు షీల్డ్ అందిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

భావిభారత పౌరుల రూపకర్తలు ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : భావి భారత పౌరులను తీర్చిదిద్దే రూపకర్తలు ఉపాధ్యాయులని ఎమ్మెల్యే షాజహాన్ బాష అన్నారు. బ్రిడ్జ్ ఇండియా సొసైటీ చైర్మన్ రిటైర్డ్ డిజిపి రాధాకృష్ణయ్య సౌజన్యంతో సోమవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాష ఉత్తమ ఉపాధ్యాయులు కృష్ణయ్య, పుణ్యవతి, సోగరాభి, అన్వర్‌బాష, పద్మావతిలను రూ.వెయ్యి నగదుతో పాటు, షీల్డ్, శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి ఉపాధ్యాయులు పట్టుకొ మ్మలని అభివర్ణించారు. బ్రిడ్జి ఇండియా సొసైటీ సేవలు స్ఫూర్తిదాయకమని ప్రశం సించారు. కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం సుబ్బారెడ్డి, బ్రిడ్జి ఇండియా సొసైటీ ప్రెసిడెంట్ రాజేంద్రన్, కోశాధికారి రమణ, ప్రధాన కార్యదర్శి ముని వెంక టప్ప, సుధాకర్, బిసిరెడ్డి, హెచ్‌ఎం ఎర్రయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు అన్నారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా శవనవారిపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు సోమవారం ఆయన గ్రామంలో పర్యటించి సీతారాములను దర్శించుకున్నారు. ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి గ్రామస్తులు గజమాలతో చమర్తిని సన్మానించారు. అనంతరం పట్టణ పరిధిలోని కొలిమి వీధిలో గల రామాలయానికి వెళ్లి సీతారాముల కళ్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


చమర్తిని గజమాలతో సన్మానిస్తున్న గ్రామస్తులు

వైభవంగా శ్రీకోదండరాముడి చక్రస్నానం

- ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట


పుష్కరిణిలో చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజైన సోమవారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహోత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో 10వ రోజు మంగళవారం సాయంత్రం 6 నుండి రాత్రి 9.00 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.

ఆరోగ్య సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్‌ను తొలగించాలి

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలోని ఆరోగ్య సిబ్బందికి ఎఫ్అర్ఎస్‌ను తొలగించాలని, 143 జిఒను సమీక్షించాలని పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి. ఆస్కార్ రావు పేర్కొన్నారు. సోమవారం రాయచోటిలో పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్-3194 సమావేశం జిల్లా అధ్యక్షులు వై.శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం ఎఎన్ఎంలను వైద్య శాఖలోనే విలీనం చేయాలి అన్నారు. ఈసమావేశానికి కడప జిల్లా కార్యదర్శి మహబూబ్ బాషా, జోనల్ ఉపాధ్యక్షులు యం. సుధాకర్ రాజు,జాయింట్ సెక్రటరి రాఘవ, జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు నాయక్, లక్ష్మీనారాయణ హాజయ్యారు.

ఆప్నా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రముఖ పర్యాటక కేంద్రం, ఆంధ్రా ఊటీ హార్సిలీహిల్స్‌లో ఈ నెల 19, 20వ తేదీలలో జరిగే ఆప్నా రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆప్నా అధ్యక్షులు డాక్టర్ ఎవి సుబ్బారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి రాయలసీమలో ఉండే డాక్టర్లు అందరూ తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ పాల్గొంటున్నట్లు తెలిపారు. దేశ నలుమూలల నుంచి వచ్చే డాక్టర్లు ఈ కార్యక్రమంలో వారి సందేశాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా డాక్టర్ దామోదరం, డాక్టర్ విద్యాసాగర్ లాంటి ప్రముఖ డాక్టర్లు విచ్చేసి యువ డాక్టర్లకు మంచి అకడమిక్ సందేశాన్ని ఇస్తారని తెలిపారు. వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్లు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంటర్‌లో గ్యారంపల్లి గురుకులం విద్యార్థుల సత్తా

- వంద శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

కె.వి.పల్లి మండలంలోని గ్యారంపల్లి ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలు విజయభేరి మోగించింది. కార్పొరేట్ విద్యకు ఏమాత్రం తీసుకోకుండా ఫలితాలను సాధించడంలో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి కృషి చేసిన అధ్యాపకులు కళాశాల ప్రధాన అధ్యాపకులు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 113 మంది పరీక్ష రాయగా 113 మంది పాసయ్యారు. ఎంపిసి గ్రూప్‌లో పవన్ కుమార్ 986/1000, సింహాద్రి 982/1000, బైపిసి గ్రూపులో అబ్దుల్ సమీర్ 984/1000, రోహిత్ 984/1000, పవన్ కుమార్ రాజు 983/1000, ఎంఇసి గ్రూపులో భరత్ 976/1000, శ్రీకాంత్‌రెడ్డి 967/1000 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 116 మంది పరీక్ష రాయగా 114 మంది పాసయ్యారు. ఎంపిసి గ్రూపులో అజయ్ 464/470, సంతోష్ 463/470, బైపిసి గ్రూపులో హర్షవర్ధన్ 434/440, కార్తీక్ 433/440 ఎంఇసి గ్రూపులో నరేష్ 480/500, లోకేష్ 460/500 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. గురుకుల జూనియర్ కళాశాలలో నూటికి నూరు శాతం సాధించిన ఫలితాలు సాధించిన ఏకైక బాలుర గురుకుల జూనియర్ కళాశాల గ్యారంపల్లి ఒక్కటేనని ప్రిన్సిపల్ డాక్టర్ చెన్నకేశవులు తెలియజేశారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ చెన్నకేశవులు, అధ్యాపక బృందం షీల్డులతో అభినందించారు. అభినందన కార్యక్రమంలో లెక్చరర్స్ రమాదేవి, శేఖర్, అన్నపూర్ణ, హరినాథ్, కొండయ్య, రామకృష్ణ, తనూజ, నాగేంద్ర, సౌజన్య, షకీల్, ప్రసాద్ నాయక్, సయ్యద్‌బాషా పాల్గొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి చక్కని క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్య, యోగ, ధ్యానం, క్రీడలు ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు నేర్పిండం కళాశాల ప్రత్యేకతని, 100 శాతం ఫలితాలు రావడానికి కారణమని ప్రిన్సిపల్ చెన్నకేశవులు తెలియజేశారు. కళాశాలలో చక్కటి వసతి గృహం, తరగతి గదులు, శ్రీసరస్వతి మాత మందిరం, ఆహ్లాదకరమైన బొటానికల్ గార్డెన్, కిచెన్ గార్డెన్ ఉండుట విద్యార్థులకు గొప్ప వరమని పేర్కొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు


వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న సభ్యులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - బి.కొత్తకోట

యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు సమాజ సేవలకు సరైన నిర్వచనం చెబుతున్నారు. సోమవారం పౌండేషన్ జాయింట్ సెక్రటరీ మిండిగళ్లు లక్ష్మణ్ స్నేహితుడు గుత్తి కిరణ్ కుమార్, దీపిక కుమార్తె సాహితి పుట్టినరోజుని పురస్కరించుకొని స్నేహితునికి బహుమతిగా బెంగుళూరు నగరంలోని విషన్ ఇండియా ఆశ్రమంలోని వృద్ధులు, వికలాంగులకు అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ ఫౌండేషన్ కార్యక్రమాల్లోనే కాకుండా తమ కుటుంబాలు,స్నేహితుల కుటుంబాల్లోని శుభకార్యాలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.సభ్యుల సహకారంతో ఫౌండేషన్ కార్యక్రమాలు దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నామన్నారు. అందరి సహకారంతో ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మిండిగళ్ళు లక్ష్మణ్ శ్రావణి, సింగన మధుసూదన్‌రెడ్డి, సభ్యులు అనిల్, చందన పాల్గొన్నారు.


ఆవును దానం చేస్తున్న చంద్ర కుటుంబ సభ్యులు

మల్లయ్యకొండ దేవస్థానానికి గోవులు దానం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లెకు సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మల్లయ్యకొండ దేవస్థానానికి రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర ఆవు, దూడలను గోదానం చేశారు. సోమవారం చంద్ర, భారతి దంపతులు కుటుంబ సమేతంగా మల్లయ్యకొండ ఆలయానికి వెళ్లి మల్లికార్జున స్వామిని దర్శించుకుని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆవు, దూడలకు పూజలు చేసి ఆలయ ఇఒ మునిరాజుకు అప్పగించారు. పశువుల మేత కోసం రూ.5 వేలు విరాళం అందచేశారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉత్తమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తినాయుడు, సుధాకర్రెడ్డి, మాజీ జడ్‌పిటిసి రామచంద్ర, నరేంద్రనాయుడు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-పీలేరు

ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి పీలేరు మండలంలో విస్తృత పర్యటన చేశారు. సోమవారం ఆయన మండలంలోని యర్రగుంటపల్లి గ్రామం, బసిరెడ్డిగారిపల్లిలో అనారోగ్యంతో విశ్రాంతి తీసుకొంటున్న వెంకటరమణారెడ్డి, ముడుపులవేములవారిపల్లిలో భక్తవస్థలరెడ్డి, మారంరెడ్డి గారిపల్లిలో గోవర్ధన్‌రెడ్డిల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పీలేరు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో నివాసం ఉంటూ ఇటీవల మృతి చెందిన ముతవల్లి రియాజుల్లా ఇంటికి కూడా వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన సాను భూతిని తెలియజేశారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ కన్వీనర్ కోటపల్లి బాబురెడ్డి, పీలేరు మండల పార్టీ అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్మూర్తి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు రెడ్డి అప్ప రెడ్డి, యువ అధ్యక్షులు పసుపులేటి లక్ష్మీకర, షౌకత్, పట్టణ యువ అధ్యక్షులు నల్లారి రియాజ్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చెత్తాచెదారం.. ఇబ్బందుల్లో స్థానికులు

ప్రజాశక్తి-పీలేరు


నివాస ప్రాంతాల్లో చెత్త పోస్తున్న ట్రాక్టర్

నివాస ప్రాంతాల మధ్య చెత్తాచెదారం తోలి దానికి నిప్పు పెడుతుండడంతో అక్కడి పరిసర ప్రాంత ప్రజలు ఊపి రాడక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. వివరాల్లోకి వెళితే... పీలేరు-మదనపల్లి జాతీయ రహదారిలోని ఈద్గా పక్కన ఉన్న 2.50 ఎకరాల చెన్నకేశవ స్వామి దేవస్థానం భూమిని న్యాయ స్థానాల సముదాయం నిర్మాణం కోసం అప్పగించారు. అక్కడ న్యాయస్థానాల సముదాయ నిర్మాణం చేపట్టడంలో ఆలస్యం కావడంతో పీలేరు గ్రామ పంచాయతీ సిబ్బంది దాన్ని డంపింగ్ యార్డ్‌గా వినియోగించుకోవడం మొదలుపెట్టింది. రోజు వారీ అందులో వందకు పైగా ట్రాక్టర్ల చెత్తను అక్కడ డంప్ చేయడం, ఆ చెత్తకు నిప్పు పెడుతుండడంతో అందులోంచి వెలువడే పోగ ఆ పరిసరాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు, ప్రక్కనే ఉన్న బాలికల వసతి గృహం, ఆ ప్రక్కనే గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వసతిగృహంలో ఉంటున్న విద్యార్థులు కూడా పొగ వాసనలతో చికాకు పడుతున్నారు. వారి ఆరోగ్యాలు పాడయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని న్యాయస్థానాల సముదాయం కోసం కేటాయించిన స్థలంలోని చెత్తను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని హెచ్చరిస్తున్నారు.

భావితరాలకు ఆదర్శప్రాయుడు బి.ఆర్.అంబేద్కర్


రాజంపేట : అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జగన్‌మోహన్‌రాజు


నిమ్మనపల్లె : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ ప్రతి నాయకుడు ముందుకు వెళ్లాలని రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు తెలియజేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజంపేటలోని బైపాస్‌లోని ఎన్‌టిఆర్ కూడలి, ఆర్‌అండ్‌బి బంగ్లా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఉన్నతమైనదిగా ఉన్నది అంటే అది బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి అని, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేలా, భారతదేశాన్ని ముందుకు నడిపించేలా భవిష్యత్తును ముందుగానే ఆలోచించి భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన ఆర్థికవేత్త అంబేద్కర్ అని, అందుకే నేటి యువత, రాజకీయ నాయకులు, ఆర్థికవేత్తలు కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు **కలకడ:** భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని మాల మహానాడు ఐక్యవేదిక మండల అధ్యక్షులు రెడ్డికిషోర్, మాలమహానాడు ఉపాధ్యక్షులు నటరాజ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందరక్భంగా చిత్రపటానికి పూలమాలవేసి కేకులు కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రతాప్, నేషనల్ అంబేద్కర్ సేవాసమితి ఫౌండర్ నరసింహులు, మాల మహానాడు ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షులు వెలుగు రెడ్డప్ప, మాల మహానాడు ఐక్యవేదిక కార్యదర్శి ఎం.ఆంజనేయులు, మాల మహానాడు ట్రెజరర్ ఓబులేసు, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు లోకేశ్వర్, ఎమ్మార్పీఎస్ నాయకులు గోపాల్, రామచంద్ర పాల్గొన్నారు. **శ్రీచైతన్య పాఠశాలలో..** ప్రిన్సిపల్ నాగరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని అనంతంపల్లి పంచాయతీ చాపల హరిజనవాడలో గ్రామస్తులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దలవాయిపల్లి ఉపాధ్యాయుడు రమణ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో కొమ్మ శంకర, రవి, విశ్వనాథ్, సుబ్బయ్య, పండు, ఉపాధ్యాయుడు రమణ గ్రామస్తులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** మండల కేంద్రమైన నిమ్మనపల్లి బస్టాండ్‌లో, పెద్దమాదిగపల్లెలో, చౌకిల్లవారిపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలను దళిత సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, ఆయన తనయుడు జునైద్ అక్బర్, కూటమి నాయకులు, దళిత సంఘం నాయకులు హాజరయ్యారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒ రమేష్ బాబు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అమర్నాథ్, అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. **కంభంవారిపల్లి :** మండలంలోని కంభిరెడ్డిగారిపల్లి ఎస్టీ కాలనీలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎపిజివైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు, రిటైర్డ్ తహశీల్దార్ ఎం.బలరాం, సీనియర్ గిరిజన నాయకులు జివి రమణ, ఎపిజివైఎస్ఎస్ గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, ఉపాధ్యాయులు జానం సుజాత, పెరం రమేష్, రైల్వే విశ్రాంత ఉద్యోగి రమణయ్య, గిరిజన నాయకులు గానుగపెంట సిద్దు, నారాయణ, పులి మల్లేశ్వరి, కోట వెంకట్రామయ్య, నరసప్ప, సహదేవ్, మహేష్, గిరిజన కాలనీవాసులు పాల్గొన్నారు. **పీలేరు:** దేశ పౌరులందరికీ సమాన హక్కు కల్పించడమే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత ఆశయమని వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు అరిపెంట లక్ష్మీ నారాయణ, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్, మండల యువత అధ్యక్షులు జెట్టి దుర్గా ప్రసాద్ తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు మండల కార్యవర్గ సభ్యులు అర్పింటి రెడ్డెప్ప, నీలా మనోజ్, తుమ్మల రవిచంద్ర, చిరంజీవి, తుమ్మల రవి కుమార్ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** జ్యోతి చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి కేక్ కట్ చేసి, బాణ సంచాలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన మండల అధ్యక్షులు, పలక వెంకటేష్, బాస్ జిల్లా ఉపాధ్యక్షులు సచిన్, తంబలపల్లి తాలూకా నాయకులు కోగర మాధవ, సొట్ట గంగాద్రి, సి.నవీన్ కుమార్, జరపల్లి రామాంజులు, కాంతారావు, నవీన్, రవీంద్ర, రాధాకృష్ణ, పిటిఎం శ్రీరాములు, జి.గంగాధర్, పులవర్ధన్ పాల్గొన్నారు. **రామాపురం :** అంబేద్కర్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ పివి సుధాకర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. చిట్లూరులో టిడిపి నాయకులు రామకృష్ణ గౌడ్, గాలివీడు సురేందర్‌రెడ్డి చెన్నకృష్ణారెడ్డి, దేవదర్శన్‌రెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంప వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో తాడికొండల శివ, సదాశివరెడ్డి, ఐటిడిపి గణేష్, డీలర్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున, పోసాలా వెంకటరమణ, బాలిపోగు వెంకటరమణ, వంగిమల నాగేశ్వర, బాల పెద్దయ్య, కిరణ్, బాలాజీ, రాజశేఖర్ పాల్గొన్నారు. **కలికిరి:** అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో కుల, మతాలు, పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకుడు సోమశేఖర్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఆయన రాజ్యాంగాన్ని రచించి దేశానికి, వెనుకబడిన కులాల వారికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వేంపల్లి అబ్దుల్ ఖాదర్, ముస్తఫా హజరత్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి:** మండలం తహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్లు రెడ్డన్న, హరి ప్రసాద్, డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాజశేఖర్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది మరియు కాంట్రాక్టర్ రాజు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వి.మనూజా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, వైస్‌చైర్మన్ జింకా వెంకటాచలపతి, కౌన్సిలర్ ప్రసాద్ బాబు, మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శన్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో:** స్థానిక బెంగుళూరు బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ జయంతిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీపురం బోర్డు వద్ద బిఎస్పి జిల్లా నాయకుడు మిద్దేపల్లి బాలాజి ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతికి బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఘన నివాళి అర్పించారు. **ప్రజా సంఘాల ఆధ్వర్యంలో:** మదనపల్లెలోని వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. భారతీయ అంబేద్కర్ సేన, ఎమ్మార్పీఎస్, బహుజనసేన, బహుజన యువసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. **తంబళ్లపల్లి:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేద్దామని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని మండల కేంద్రంలోని హరిత సర్కిల్లో, తహశీల్దారు కార్యాలయం, పోర్టు స్వచ్ఛంద సంస్థ కార్యాలయం, సచివాలయాల్లో తదితర చోట్ల ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ నాయ కులు వేటా, మల్లికార్జున, వెంకటప్ప, గోపిదిన్నె మల్లికార్జున, జగదీష్, బొజ్జప్ప, వెంకట్రమణ, లక్ష్మన్న, కదిరప్ప, కొండయ్య, టిడిపి నాయకులు, పోర్టు సంస్థ కో-ఆర్డినేటర్ నరసింహులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **వీరబల్లి :** మండలంలో వాడ వాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరబల్లి ఎంట్రన్స్‌లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి బహుజన సమాజ్ వాజ్ పార్టీ అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జి వెంకటరమణ, రాజంపేట నియోజకవర్గ అధ్యక్షుడు పెద్దివీటి రామ్మోహన్, అన్నమయ్య జిల్లా సెక్రెటరీ పెద్దివీటి నరసింహులు, పూలమాలవేసి నివాళులర్పించారు. నరసింహులు, రమణ, ఎస్‌సిసెల్ రాము, భాస్కర్, సురేంద్ర, శ్రీనివాసులు, సుబ్బయ్య , కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు. **రాయచోటి టౌన్ :** పట్టణంలోని జిల్లా వైసిపి కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కొలిమి హరూన్‌బాషా, వైస్ చైర్మన్, కౌన్సిలర్ వైసిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. **గాలివీడు :** అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కెవిపిఎస్ మండల అధ్యక్షుడు సద్దల. భాస్కర్ పేర్కొన్నారు. సలాది వారిపల్లెలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కార్యక్రమంలో ప్రదీప్ కుమార్, రాజన్న, సంతోష్ కుమార్, లక్ష్మీ ప్రసన్న, అమరావతి, సుచరిత, సుహానిక, సుప్రియ, జెస్సికా, రోషన్ ,నాగలక్ష్మి, కృష్ణయ్య, నాగేంద్ర పాల్గొన్నారు.


పీలేరు : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


బి.కొత్తకోట : కేక్ కట్ చేస్తున్న నాయకులు


విద్యార్థి ఛాయకృష్ణను అభినందిస్తున్న మౌలాలి

ఇంటర్‌లో టాపర్ ఛాయకృష్ణకు సన్మానం

ప్రజాశక్తి-మదనపల్లె

పట్టణంలోని ఈశ్వరమ్మ కాలనీకి చెందిన ఎండియు వాహనం ఆపరేటర్ కనుగొండ చంద్ర మోహన్, విజయలక్ష్మి దంపతుల కుమారుడు కనుగొండ ఛాయకృష్ణ ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల సీనియర్ ఎంపిసిలో 1000కి 984 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. మౌలాలి, జిల్లా కోశాధికారి చంద్ర శేఖర్, సభ్యులు రఘు వేంద్ర, విద్యార్థి తండ్రి చంద్ర మోహన్‌తో కలసి విద్యార్థి కనుగొండ ఛాయకృష్ణను దుశ్శాలువ, జ్ఞాపికతో సన్మానించారు. భవిష్యత్తులోనూ విద్యా రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మౌలాలి, చంద్రశేఖర్ మాట్లాడుతూ రేషన్‌షాప్ ఎండియు వాహనం ఆపరేటర్‌గా సేవలందిస్తున్న చంద్రమోహన్ కుటుంబంలో ఆణి ముత్యం కె.ఛాయకృష్ణ అని కితాబునిచ్చారు. బాల్యం నుంచి విద్యా భ్యాసంలో తమ బిడ్డను రాణించేలా ప్రోత్సహించిన విద్యార్థి తల్లి దండ్రులను అభినందించారు. భవిష్యత్తులోనూ తల్లిదండ్రుల కలలను సాకారం చేసే విధంగా ఛాయకృష్ణ కష్టపడి మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం ఛాయకృష్ణ తండ్రి చంద్రమోహన్ మాట్లాడుతూ తమ బిడ్డను ఆశీర్వదించిన రేషన్ డీలర్లకు, విద్యాభ్యాసంలో ఉత్తమ మార్కులు సాధించే విధంగా ప్రోత్సహించిన అధ్యాపకులకు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

మండల టాపర్లు.. మైనార్టీ విద్యార్థులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో పట్టణంలోని తరిగొండ రోడ్డులోని మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ రమామంజుల తెలిపారు. రెండవ సంవత్సరం ఎంపిసిలో షబీన 985, బైపిసిలో సల్మా 980, సిఇసిలో ముత్యాలమ్మ 920 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో జగదీశ్వరి 456, బైపిసిలో సోని 431, సిఇసిలో సాయిప్రియ 465 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే కళాశాలలో మొదటి సంవత్సరం 90శాతం, రెండవ సంవత్సరం 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.


ఉత్తమ ఫలితాలు సాధించిన మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు

పారిశుధ్య కార్మికుల ఇంట వికసించిన విద్యా కుసుమం

ప్రజాశక్తి-రామాపురం


శివశంకర్

పారిశుధ్య కార్మిక కుటుంబంలో వికసించిన విద్యా కుసుమం పూతోక శివశంకర్. మండలంలోని శుద్ధమల్ల పంచాయతీ ఎగువ దళిత వాడకు చెందిన పూతోక రవణమ్మ, గంగులయ్య దంపతుల సంతానం శివశంకర్. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 973/1000 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. రవణమ్మ రాయచోటి మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలుగా పనిచేస్తోంది. తన కుమారుని చదివించుకోవాలన్నా లక్ష్యంతో రాయచోటి ప్రతిభ కాలేజీలో చేర్పించారు. తమ కష్టాలు ఏవీ కుమారునికి గుర్తుకు రానివ్వకుండా కుమారుని చదివించుకుంది. తల్లిదండ్రుల ఆశయాలు తగ్గట్టుగా శివశంకర్ కష్టపడి చదివే టాప్ స్కోర్ మార్కులు సాధించి టాపర్గా నిలిచాడు. తన కొడుకు సాధించిన విజయంతో తల్లిదండ్రుల సంతోషానికి హద్దేలేదు. తాము చేస్తున్నది పారిశుధ్య పనులైనా తన కొడుకు సాధించిన విజయంతో రాయచోటి మున్సిపాలిటీలో రవణమ్మ, గంగులయ్య కుమారుడు శివశంకర్ సాధించిన మార్కుల గురించి తోటి కార్మికులు, మున్సిపాలిటీ ఆఫీస్ ఉద్యోగులు చర్చించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

ఘనంగా సిఎన్ఆర్ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-పీలేరు

పట్టణంలోని సిఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సిఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల 22వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు ప్రీమియర్ అకాడమీ కాంపిటేటివ్ ట్రైనర్ సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈయన గత నాలుగు నెలలుగా సిఎన్ఆర్ కాలేజీలో కాంపిటీటివ్ స్కిల్స్ లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణలో విద్యార్థులు నేర్చుకున్న కాంపిటీటివ్ సబ్జెక్టుని ప్రాక్టీస్ చేస్తూ ఉండడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎప్పటికప్పుడు సన్నద్ధంగా ఉంటారని తెలిపారు. మరొక ముఖ్యఅతిథి బెంగళూరుకు చెందిన బిర్లా సాఫ్ట్ కంపెనీ టీం లీడర్, సాఫ్ట్వేర్ ట్రైనర్ మోహన్ నాయుడు హాజరై మాట్లాడుతూ సాఫ్ట్వేర్ ఇండస్ట్రీలో మంచి జీతంతో ఉద్యోగం పొందాలంటే నైపుణ్యంతో కూడిన ప్రస్తుత షాప్ కోర్స్‌ని అందిపుచ్చుకుని సర్టిఫికెట్ పూర్తి చేయగలిగితే మంచి కంపెనీలలో అవకాశాలు దొరుకుతాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.లావణ్య మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం అకాడమిక్ రిపోర్ట్ ప్రజెంట్ చేశారు. ఈ సంవత్సరం స్వయం ద్వారా పేరుపొందిన ఐఐటి ఐఐఎం దిగ్గిజ విద్యాసంస్థల ద్వారా సర్టిఫికెట్లు పొందాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం ఉద్యోగాల అవసరాలకు తగ్గట్టు మంచి సంస్థలలో ఉద్యోగాలు పొందాలని కోరారు. కార్పొరేట్ వ్యవస్థ విధానాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని ఆ కాంపిటీషన్‌కి తగ్గట్టుగా విద్యార్థుల సన్నద్ధం కావాలని తెలిపారు. తర్వాత వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్, బోదేషా, రాధాకృష్ణ, నరసింహులు, అజిత, కరుణ, షబనం, కిరణ్, అశోక్, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు

ప్రజాశక్తి-గాలివీడు : నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యేలు ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి రవాణా శాఖ మంత్రి మండి పల్లి కుంటుంబం విమర్శలు చేయడం తగదని మాజీ ఎంపిపి ఆవుల. వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఫక్కిరా రెడ్డి గారి పల్లెలోని హేమకుమార్‌రెడ్డి గృహంలో నిర్వహించిన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. చింతంరెడ్డి వెంకట శివరెడ్డి మాట్లాడుతూ మాజీ శాసనసభ్యుడు ఆర్. రమేష్ కుమార్ రెడ్డి ఎవరో చేసిన తప్పుకు మంత్రివ కుటుంబంపై అవినీతి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి గతంలో ఫీల్డ్ అసిస్టెంట్లను బెదిరించి వారి వద్ద సంతకాలు పెట్టించినప్పుడు ఉదాంతం ఏమైందని ప్రశ్నించారు. మండిపల్లి. రాంప్రసాద్ రెడ్డికి ఒకసారి టికెట్ రాగానే ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ప్రజాధరణతో పొందుతున్నారని చెప్పారు. ఆయనపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రమేష్ కుమార్ రెడ్డికి నాలుగు సార్లు టికెట్ ఇచ్చినా గెలవలేక పోయారని వాపోయారు. బసయ్య మాట్లాడుతూ సమస్యలపై పోరాడే కుటుంబం మండిపల్లి కుటుంబమని చెప్పారు. గాలివీడు మండలానికి 9 మాసాల్లోనే రూ. 90 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఘనత మండిపల్లి. రాంప్రసాద్ రెడ్డి కుటుంబానికి దక్కిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గొట్లమిట్ట సాయినాథరెడి, మల్ రెడ్డి, గిరిధర, ధర్మారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకటాద్రి, ఉదయ్ కుమార్, చెక్క బాబు, మిట్టపల్లి. వెంకటరమణారెడ్డి, సూరిబాబు, మహేష్, జుబేర్, జయరాంరెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధి' బకాయిల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి-గాలివీడు : ఉపాధి హామీ చట్టం కింద చేసిన పనికి కూలి డబ్బుల కోసం రెండు నెలల నుంచి ఉపాధి కూలీలు ఎదురు చూస్తున్నారు. మండలంలోని 17 గ్రామాలలో 2800 మంది ఉపాధి పనులు చేస్తున్నారు. ఒక్కో కూలీకి రోజుకు రూ. 270 నుంచి రూ.280 వరకు కూలి చెల్లించాలి. మండల వ్యాప్తంగా సుమారు రూ. 50 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. రెండు నెలలుగా కూలి డబ్బులు రాకపోవడంతో కూలీలు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. రోజు పనికి వెళ్లాలంటే ఆటోకు డైలీ డబ్బులు ఇవ్వాలని , నెలలో ఒక వారం రోజులైన బిల్లులు వస్తే ఖర్చు పెట్టుకుంటామని, అసలే రాకపోతే ఎలా బతికేదని కూలీలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తమకు రావాల్సిన కూలి డబ్బులువ ఇప్పించాలని కోరుతున్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి- కలకడ: అనుమానస్పదంగా వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు..మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ ఆరుపెంట దిన్నె సమీపంలో ఉన్న దాసిరెడ్డిగారిపల్లెకు చెందిన ఆదిలక్ష్మి(76) మృతి చెందినట్లు స్థానికులు సిఐ గురునాథకు సమాచారం అందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న సిఐ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పూర్వాపరాలు ఆరా తీసినట్టు తెలిపారు. వృద్ధురాలు ఆదిలక్ష్మికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నట్లు స్థానికులు తెలిపామన్నారు. మృతురాలి కుమారుడు ద్వారక నాథరెడ్డి బెంగళూరులో కాపురం ఉంటున్నాడని తెలిపారు కుమారుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు.